క్లుప్తంగా

సదస్సును జయప్రదం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న టీపీఎఫ్ నాయకులు

భువనగిరిటౌన్ : ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ నెల 28న హైదరాబాద్‌లో టీపీఎఫ్ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయాలని టీపీఎఫ్ జిల్లా కమిటీ గౌరవ సలహాదారు బట్టు రామచంద్రయ్య, జిల్లా కన్వీనర్ కాశపాక మహేష్ పిలుపునిచ్చారు. శనివారం సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని పట్టణ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కావలి యాదయ్య, రాసాల బాలస్వామి, నంగునూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్నర్ మీటింగ్

బీబీనగర్: మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ నాయకుడు పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్నర్ మీటింగ్‌కు ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలి

భువనగిరి : లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

ఆలేరురూరల్ : ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గడ్డ నాగరాజు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయం ఎదుట మేడే కార్మిక దినోత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పుతున్న మోదీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు పంజాల మురళి, నీల అర్జున్, సిద్దులు, బీరయ్య, సిద్దులు, ఆటో యూనియన్ నాయకలు సిద్దులు, రమేష్, ఆంజనేయులు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం రోజున గ్రామాల్లో కార్మిక జెండాలను ఎగురవేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో సీఐటీయూ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాసు మాధవి, జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, బోడ భాగ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : మండలకేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త రాపోలు శ్రీనివాస్ శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక కాంగ్రెస్ నాయకులు రాపోలు శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దిన్, ఎంపీటీసీ ఎండీ రెహాన్, మోటె రమేష్, గోదాసు పృధ్వీరాజ్, జెల్ల వెంకటేశం, ఎండీ అక్రం, సాల్వేరు లింగం, రాజు, ధర్మానందం పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన రంజిత్ శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం మృతుడి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ బండి కృష్ణ పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బుడిగె జంగాల నాయకులు స్వామి, యాదగిరి, అధ్యక్షుడు యాదగిరి, లింగస్వామి పాల్గొన్నారు.

కొండగడప విద్యార్థికి అరుదైన అవకాశం



దొండ స్వాతి

మోత్కూరు : హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన అనువర్తిత భాషా శాస్త్ర అధ్యయనాల కేంద్రం, తెలుగు భాషా శాస్త్రజ్ఞుల వేదిక హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ అంతర్జాతీయ అంతర్జాల సదస్సులో మోత్కూరు పరిధిలోని కొండగడపకు చెందిన దొండ స్వాతి పాల్గొని పత్ర సమర్పణ చేశారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ తనకు బాల సరస్వతి సమాజ ప్రాచ్య కళాశాల పూర్వ ప్రధానాచార్యులు చెరువు సత్యనారాయణ శాస్త్రి రచించిన సుబ్బలచ్మి శతకం భాషా పరిశీలన అనే అంశంపై పత్ర సమర్పణ చేసినట్లు తెలిపారు.

మత్స్యకారులపై కరువు ప్రభావం

- ఎండిపోయిన రామన్నపేట పెద్దచెరువు
- ఉపాధి కోల్పోయిన 120 మత్స్యకార కుటుంబాలు



ఎండిపోయిన రామన్నపేట పెద్ద చెరువు

రామన్నపేట: గడిచిన ఎనిమిదేళ్లలో ఎప్పుడూ చూడని కరువు పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ప్రభావం రైతుల మీదే కాకుండా చెరువులపై ఆధారపడి జీవనం సాగించే మత్స్యకారులపై పడుతోంది. రామన్నపేట పెద్దచెరువు పూర్తిగా ఎండిపోవడంతో దానిపై ఆధారపడిన 120 కుటుంబాలు ఉపాధి కోల్పోయాయి. పెద్దచెరువు విస్తీర్ణం సుమారు 110 ఎకరాలు. చెరువు పారుగడి రెండు వందల ఎకరాలు ఉంటుంది. వర్షాకాలంలో తెట్టె కుంట కాలువ నుంచి వచ్చే వరదనీటితో చెరువు నిండేది. చెరువులోకి వరద వచ్చే ప్రాంతంలో ధర్మారెడ్డిపల్లి కాలువ తవ్వారు. వరద నీరు కాలువలో పడి కిందికి పోతోంది. దీంతో చెరువులోకి వచ్చే వరద తగ్గిపోయింది. మిగిలిన ప్రాంతం నుంచి వచ్చే వరదనీరు అంతంత మాత్రమే. దీంతో ఈ మధ్యకాలంలో చెరువు ఎప్పుడూ నిండిన సందర్భాలు లేవు. ధర్మారెడ్డిపల్లి కాలువ పూర్తయితే చెరువులోకి నీరు వచ్చే అవకాశం ఉంది.

మత్స్యకారులకు ఉపాధి కరువు

రామన్నపేటలో 120 మంది వాటాదారులతో మత్స్యపారిశ్రామిక సొసైటీ, 60మంది సభ్యులతో మహిళా సొసైటీ ఉంది. వారు పెద్దచెరువులో చేపలను పెంచి అమ్మడం ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. గత ఏడాది చెరువులో పోసిన చేపలు నీళ్లు లేక చనిపోయాయి. చెరువులో చేపలు ఉన్నప్పుడు స్థానిక మహిళా మత్స్యకారులకు సొసైటీ వారు తక్కువ ధరకు ఇచ్చేవారు. మహిళలు వాటిని కడిగి అమ్మితే కిలోకు రూ.50 ల నుంచి రూ.80 వచ్చేవి. ఒక్కొక్కరికి రోజుకు రూ.200 నుంచి రూ.300ల కూలి గిట్టుబాటు అయ్యేది. ప్రస్తుతం మహిళా మత్స్యకారులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారుల వద్ద కొన్న చేపలను కడిగి ఇస్తున్నారు. దీంతో ఒక్కొక్కరికి రోజుకు రూ.100లోపే వస్తున్నాయని పేర్కొంటున్నారు. మత్స్యకారులు ఉపాధి కోల్పోవడమే కాకుండా సొసైటీకి ఏడాదికి రూ.15లక్షల నష్టం వాటిల్లుతుందని సభ్యులు తెలిపారు.

కాలువ పూర్తయితే కష్టాలు తీరుతాయి



పెద్దచెరువు మా జీవనాధారం. పెద్దవర్షాలు కురిసినప్పుడే చెరువులోకి కొద్దోగొప్పో నీళ్లు వస్తున్నాయి. వరదపాటులో కాలువను తవ్వడంతో చెరువులోకి నీళ్లు రావడం లేదు. కరువు ప్రభావం వల్ల చెరువు పూర్తిగా ఎండిపోయింది. చేపలు చనిపోయాయి. సొసైటీకి తీవ్ర నష్టం వాటిల్లింది. ధర్మారెడ్డిపల్లి కాలువ పూర్తయి నీళ్లు వస్తేనే మా కష్టాలు తీరుతాయి.

– కందుల హన్మంత్, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు, రామన్నపేట

కనులపండువగా బోనాల మహోత్సవం



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామంలో సురమాంబ సమేత కంతమహేశ్వరస్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా శనివారం పసుపు, కుంకుమలతో అలంకరించిన బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి నైవేద్యంగా సమర్పించారు. మోకు ముస్తాదులను అలంకరించిన గంపలో తీసుకువచ్చి దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు. రాత్రి శ్రీ సురమాంబ సమేత కంతమహేశ్వరస్వామి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. మహిళలు వడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో పెద్దగౌడ్ కూనూరు క్రిష్ణమూర్తి, కూనూరు సుదర్శన్, ముత్తయ్య, రాజయ్య, బందారపు గోపాల్, వెంకటేశం, పబ్బు మల్లయ్య, కూనూరు వెంకటేశం, బందారపు శేఖర్, దంతూరి నర్సింహ, యాదగిరి, పబ్బు నర్సింహ, రామయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బొడ్రాయి పండుగ



కొండగడపలో పూజలు చేస్తున్న చామల కిరణ్‌కుమార్ రెడ్డి

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో బొడ్రాయి పండుగను శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పైళ్ల సోమిరెడ్డి, మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్ కూరెళ్ల కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకట్ గౌడ్, డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, గనగాని నర్సింహ ఎర్రవెల్లి కృష్ణ, బయ్యని రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న బూర నర్సయ్యగౌడ్

భువనగిరి : బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవతుందని బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎంఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన బీజేపీ భువనగిరి పార్లమెంటు గిరిజన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరై మాట్లాడారు. మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రావాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని అభ్యర్థిని గెలిపించాలన్నారు. అంతకు ముందు లంబాడీలతో కలిసి నృత్యాలు చేశారు. గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయక్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అజ్మీరా కిషన నాయక్, రాష్ట్ర కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ నాయక్, పార్లమెంట్ కో కన్వీనర్ భూక్య నరేష్, బానోత్ నరేందర్ నాయక్, నాయకులు రాజు, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

చేనేత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

యాదగిరిగుట్ట: ఎంపీగా గెలిపిస్తే చేనేత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం నిర్వహించిన పద్మశాలీ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పదేళ్లుగా చేనేత ఎన్నికలు కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించలేదని విమర్శించారు. త్రిఫ్టు స్కీంను సైతం అమలు చేయలేదన్నారు. . తాను ఎంపీగా ఉన్న సమయంలో పోచంపల్లి భవన్‌కు రూ.1కోటి మంజూరు చేశామన్నారు. భువనగిరిలో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఆత్మీయ సమావేశంలో జనరల్ సెక్రటరీ ఝెన్నం శివకుమార్, దాసరి మల్లేషం, కర్నాటి ధనుంజయ్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, ఉపాధ్యక్షులు బందారపు మల్లేష్, బోడ రాధ, ప్రధాన కార్యదర్శిలు ఆకుల చంద్రమౌళి, జిల్లా భాను, కార్యదర్శిలు నల్ల వాసుదేవరెడ్డి, దొమ్మట ప్రభాకర్, భువనగిరి శ్యామ్, తాళ్ల భాస్కర్ రెడ్డి, రంగా సత్యం, బొమ్మగాని రాజమణి, ఎరుకల చైతన్య పాల్గొన్నారు.

రాజాపేట : నేత కార్మికుల సమ్యల పరిష్కారానికి కృషిచేస్తానని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని రఘునాథపురం, రాజాపేట గ్రామాల్లో పద్మశాలీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత కార్మికుల కోసం బీజేపీ ప్రభుత్వం అనేక సంక్షమ పథకాలను అమలు చేసిందన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే కార్మికులకు మరిన్ని పథకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు దాసరి మల్లేశం, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రాజు, అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, దాచపల్లి శ్రీనివాస్, బింగి సుదర్శన్ పాల్గొన్నారు.

సాధ్యం కాని హామీలతో మోసం

ఆలేరురూరల్ : సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసిందని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీ ప్రభుత్వం అన్ని కుల వృత్తులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. బీజేపీకి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ చిరిగె శ్రీనివాస్, బడుగు జాహంగీర్, బందెల సుభాష్, గంగేష్, మహేష్, బోట్ల సంపత్, శ్రీనివాస్, భాస్కర్ పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



భువనగిరి : జెండా ఎగరవేస్తున్న ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి



చౌటుప్పల్ : పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న నాయకులు



యాదగిరిగుట్ట : పార్టీ జెండాను ఎగురవేస్తున్న వైస్ చైర్మన్ కాటంరాజు



మోత్కూరు : పార్టీ జెండా ఎగుర వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా కన్వీనర్ కోల్పుల అమరేందర్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల కమిటి అధ్యక్ష, కార్యదర్శులు ఏవి కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ అంజనేయులు, కౌన్సిలర్ గోమారి సుధాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్‌గౌడ్, బబ్లూ, జహంగీర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జెండాను మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ ఎగుర వేశారు. ఈకార్యక్రమంలో మా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, తీపిరెడ్డి మేఘారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గిరగాని శ్రీను, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, జంగ శ్రీను, దబ్బెటి శైలజ, కూరెళ్ల పరమేష్, సింగిల్‌విండో డైరెక్టర్స్ సామ పద్మారెడ్డి, పురుగుల మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మర్రిపల్లి చంద్రయ్య, యూత్ అధ్యక్షులు కంచర్ల క్రాంతికుమార్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చడిపల్లి రఘుపతి, మున్సిపాల్టి మహిళా అధ్యక్షురాలు ఇంద్రజ్యోతి, మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పొన్నబోయిన మత్స్యగిరి, మండల, మున్సిపాల్టి నాయకులు అవిశెట్టి స్వామి, అన్నందాస్ విద్యాసాగర్, కల్వల శోభన్‌బాబు, కనుకు రాజు, మొరిగాల వెంకన్న, నకిరేకంటి శ్రీను, బత్తిని ప్రభాకర్, కూరెళ్ల నాగరాజు, కూరెళ్ల రమేష్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యలయం ఎదుట పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, పార్టీ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు మిట్ట వెంకటయ్య గౌడ్, ఆరె శ్రీధర్ గౌడ్, అంకం నర్సింహ, గడ్డం చంద్రం, బండి వాసు, బిట్టు కుమార్, కొన్యాల నర్సింహరెడ్డి, దండబోయిన వీరేశం, బాలయ్య, కన్నప్ప, ఉప్పలయ్య, గ్యాదపాక క్రాంతి, శ్రీను, గడ్డమీది రాజాలు, బుడిగే సత్తయ్య, నజీర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశం, శ్రీనివాస్, శ్రీనివాస్‌చారి, బాలరాజు, ఖలీల్, శ్రీకాంత్, నరేష్, ఎట్టయ్య, రాము, శ్రీశైలం, శివశంకర్, లింగస్వామి, రాకేష్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఎంపీపీ దర్శనాల అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగులపెల్లి దేవగిరి, మండల ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, ఉపసర్పంచ్ రణదీర్‌రెడ్డి, పరమేష్, అరవింద్, రమేష్,సైదులు, రాజు పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం



బొమ్మలరామారం : కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

బొమ్మలరామారం : రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలోని గుడిబావి చౌరస్తాలో శనివారం కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, మహిళ సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభరాణి,గిరిజన సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బెల్లయ్య నాయక్‌లతో కలిసి నిర్వహించిన కార్నర్ మీటింగ్ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్దైందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ముసలి కన్నీళ్లు కారుస్తూ బీసీవాదం తెరపైకి తీసుకువస్తున్నాడన్నారు. నాలుగు నెలల సర్కార్‌పై కేసీఆర్ బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. ఆగష్టు 15 తరువాత రెండు లక్షల రుణమాఫీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నాడన్నారు. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎంపీగా పనిచేసిన బూర నర్సయ్య గౌడ్ ఈ ప్రాంత అభివృద్ధి కోసం చేసిందేమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయల ఆర్థికసాయం అందుతుందన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే కోమటిరెడ్డి బ్రదర్స్, బీర్ల ఐలయ్య సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, ఎంపీటీసీ ఈదమ్మ, మహిళ అధ్యక్షురాలు సునీత, నాయకులు ఎనగండ్ల సుధాకర్, రామిడి జంగారెడ్డి, చీర్ల రాజేశ్వర్, మర్రి కృష్ణారెడ్డి, మోకు మధు సూదన్ రెడ్డి, మాంధాల రామస్వామి,దేశెట్టి చంద్రశేఖర్, రామిడి శ్రవణ్ ప్రసాద్ రెడ్డి, మహదేవుని రాజు,యావపూర్ రాజు నాయక్, కృష్ణారెడ్డి, రామిడి రాంరెడ్డి,రాజేష్ ఈశ్వర్ పాల్గొన్నారు.

గొల్ల కురుమలు ఏకం కావాలి



మాట్లాడుతున్న గవ్వల నర్సింహులు

యాదగిరిగుట్ట: రాజకీయ పార్టీలకతీతంగా గొల్ల కురుమలు ఐక్యం కావాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గవ్వల నర్సింహులు పిలుపునిచ్చారు. యాదగిరిగుట్టలోని కురుమ సంఘం భవనంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కురుమ సామాజికవర్గానికి చెందిన భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించుకోవాలన్నారు. ఎంపీ ఎన్నికల్లో కురుమలు తమ చైతన్యం చూపాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ గొల్ల కురుమలకు సముచిత స్థానం కల్పించి కురుమల సామాజిక వర్గం చెందిన క్యామ మల్లేష్‌కు అవకాశం కల్పించారన్నారు. సమావేశంలో యాదవ సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్, కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డోకే బాలకృష్ణ, గంగుల శ్రీనివాస్, కోర బిక్షపతి, గొర్ల పెంపకందారుల సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు, నాయకులు శ్రీనివాస్, పసుల బాలయ్య యాదవ్ ఆకుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక




సంస్థాన్‌నారాయణపురం : పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రానికి చెందిన పలువురు సీపీఎం, బీఆర్ఎస్ నాయకులు శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఊడుగు రమేష్, గోశిక నర్సింహ, సీపీఎంకి చెందిన మాజీ వార్డు సభ్యుడు బత్తుల విప్లవ్‌కుమార్, 10వ వార్డు కార్యదర్శి దేప రాజుముదిరాజ్, సహాయకార్యదర్శి ఎర్రసాని సతీష్ ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, బ్లాక్, పట్టణ, మండల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ్మాగౌడ్, బోయ దేవేందర్, నాయకులు ఎండీ.హన్నుభాయ్, బొబ్బిళ్ల మురళి, మొగుదాల రమేష్, బొంగు జంగయ్య, సందగళ్ల సతీష్, శవగోని వెంకటేశం, తొర్పునూరి రవి, పాక చిరంజీవి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వావిళ్లపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ జక్కర్తి రాజు, జక్కర్తి కృష్ణ, ఆకుల లింగస్వామి, గుండేపంగ స్వామి ఉన్నారు. ఈ కార్యక్రమంలో వంగూరి సత్తయ్య, ఐతరాజు చంద్రయ్య, జంగయ్య, జక్కర్తి సత్తయ్య, శంకరయ్య, రవి పాల్గొన్నారు.

ముగిసిన తండ్రి, కొడుకు అంత్యక్రియలు



పరామర్శిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం): మోటకొండూరు మండలం చాడ గ్రామంలోని వ్యవసాయ బావిలో ఈతకు వెళ్లి మృతి చెందిన మండలంలోని రాయిపల్లికి చెందిన తండ్రి బోడ నరేష్(37), కుమారుడు సాయి(12) అంత్యక్రియలు శనివారం ముగిశాయి. గ్రామానికి తీసుకొచ్చిన తండ్రి, కొడుకు మృత దేహాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ చీర శ్రీశైలం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, ముద్దసాని సిద్దులు, కట్టెకోల హన్మంతు గౌడ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

తరుగు పేరిట ధాన్యంలో కోత

- 5 క్వింటాళ్లకు పైగా నష్టపోయిన రైతు



ఒక బస్తా 40కిలోలు తూకం వేసినట్లు ఇచ్చిన రశీదు



ఒక లారీకి ఐదు బస్తాల ధాన్యం తరుగు తీసినట్లు ఇచ్చిన ట్రక్ షీట్

మోత్కూరు : ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల చేతిలో అన్నదాత దోపిడీకి గురవుతున్నాడు. తాలు, తేమ సాకుతో క్వింటాళ్ల కొద్దీ కోత విధిస్తున్నారు. మోత్కూరుకు చెందిన రైతు అవిశెట్టి కిరణ్ స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కేంద్రానికి గత నెల 28న ఐదు ట్రాక్టర్లకు పైగా ధాన్యం తీసుకెళ్లాడు. తేమ శాతం వచ్చేలా ఆరబెట్టాడు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఏప్రిల్ 16న ధాన్యం తూకం వేశారు. తనకు ఇచ్చిన రశీదు పట్టీపై ఒక బస్తా 40 కిలోలు అని రాశారు. కానీ, 41.5 కిలోలకు కాంటా వేశారు. శ్రీరామనవమి తరువాత ధాన్యాన్ని మిల్లుకు తరలించారు. లారీ పేరున 5 బస్తాలు కోత విధించి ట్రక్ షీట్ ఇచ్చారు. తీరా బిల్లు చేసేటప్పుడు ఏ కారణం లేకుండా లారీకి రెండు క్వింటాళ్ల చొప్పున కట్ చేసినట్లు రైతు తెలిపాడు. మొత్తంగా 5 క్వింటాళ్ల 58 కిలోల ధాన్యాన్ని నష్టపోయినట్లు విలేకరుల ఎదుట రైతు గోడు వెల్లబోసుకున్నాడు. లారీలోకి ఎత్తడానికి బస్తాకు రూ.3 చొప్పున నిర్వాహకులు బలవంతంగా వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సీఈఓ వివరణ

బస్తా 41 కిలోలకు వేస్తున్నామని, అదనంగా తూకం వేయడం లేదని కొనుగోలు కేంద్రం నిర్వాహకురాలు, సింగిల్‌విండో సీఈఓ వరలక్ష్మి తెలిపారు. మిల్లు వద్దకు తరలించే లోపు తూకం తగ్గిన మాట వాస్తవమేనన్నారు. హమాలీలకు ప్రభుత్వం చార్జి చెల్లిస్తుందని, కొందరు రైతులు హమాలీలకు, చాట కార్మికులకు తమ ఇష్టపూర్తిగా ఇస్తున్నారని, అందులో తమ ప్రమేయం లేదని చెప్పారు.

హై ఓల్టేజీతో కాలిపోయిన గృహోపకరణాలు

చౌటుప్పల్: మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు పరిధిలో చిన్నకొండూర్ రోడ్డులో శనివారం హై ఓల్టేజీ కారణంగా ఇళ్లలోని గృహోపకరణాలు కాలిపోయాయి. ఉదయం 9గంటల సమయంలో స్థానిక మసీదు ముందు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుంచి హై ఓల్టేజీ విద్యుత్ సరఫరా కావడంతో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నుంచి మసీదు వైపు ఏరియాలో సుమారు 20 ఇళ్లలో ఏసీలు, కూలర్లు, ఫ్రిజ్‌లు, వాటర్ ఫిల్టర్లు, మిక్సీలు, ఫ్యాన్లు కాలిపోయాయి. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కోతులు విద్యుత్ వైర్లు లాగడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు స్థానికులు భావిస్తున్నారు.

గోవులను తరలిస్తున్న వాహనాల పట్టివేత

చౌటుప్పల్ : మండల పరిధిలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీల్లో అక్రమంగా గోవులను తరలిస్తున్న రెండు డీసీఎంలను శనివారం పోలీసులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని హనుమాన్‌జంక్షన్ ప్రాంతంలో 100 పశువులు (ఆవులు, ఎద్దులు, కోడెలు,లేగలు) కొనుగోలు చేసి వాటిని రెండు డీసీఎంలలో హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. పంతంగి టోల్‌ప్లాజా వద్ద తనిఖీ చేస్తుండగా గోవులను తరలిస్తున్న రెండు డీసీఎంలను పట్టుకుని వాహనాల డ్రైవర్లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. డీసీఎంలలోని పశువులను గోశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

గడ్డివాములు దగ్ధం

గుండాల : మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డివాములు దగ్ధమైన సంఘటన శనివారం జరిగింది. గ్రామానికి చెందిన ఉప్పల వీరస్వామికి చెందిన రెండు గడ్డివాములు, ఉప్పల మహేష్ ఒక గడ్డివామును ఒకే దగ్గర పేర్చారు. వరి కొయ్యలలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో సమీపంలోని గడ్డివాములకు నిప్పంటుకుంది. గమనించిన గొర్రెల కాపరులు బాధిత రైతులకు సమాచారం ఇవ్వడంతో రైతులందరూ కలిసి మోటార్లు పెట్టి నీటితో మంటలార్పారు.

వాహనాల తనిఖీ

గుండాల : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం శనివారం వాహనాలను తనిఖీ చేశారు. వాహనాల్లో నిబంధనలకు మించి నగదు, మద్యం తరలించొద్దన్నారు. తనిఖీల్లో ఫ్లయింగ్‌స్క్వాడ్ పి.వెంకటరమణయ్య, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.